# 7

# విశ్వాసమందు ఏకీభవించుట

బైబిలు చెప్పుచున్న దానిని చేయుట పట్ల కొందరు సమ్మతించుట లేదు. గనుక ఎట్లు ఆరాధించవలెనను దానిపై భేదములు కలవని భావించగలరు. ఖచ్చితముగా క్రైస్తవులమని తమ్మును తాము పరిగణించుకొను కొందరు దేవుని అధికార పూర్వకమైన వాక్యముగా బైబిలును వాస్తవమునకు చూడరు. అయితే, లేఖనములలోని బోధలకు విధేయత చూపుటకు సమర్పించుకొన్న అనేకులు చిత్తశుద్ధికలిగిన ఇతరులతో సహజమైన భేదాభిప్రాయములను కలిగి యుండిరి.

రెండు గుంపులు చిత్తశుద్ధితో బైబిలు చెప్పుచున్న దానిని చేయుటకు ప్రయత్నించుచుండినట్ట యితే, ఎందుకు భేదాభిప్రాయములు వచ్చును? మొదటిది, దేవుని వాక్యమును పఠించుటకు వచ్చినవారు వివిధ సందర్భాలనుండి (background) మరియు అనుభవములతో వచ్చిన ప్రజలు. రెండవది, వివిధ ఆత్మీయ అవగాహన మరియు అభివృద్ధిగల ఆత్మీయ స్థాయిలుగల విశ్వాసులు. వ్యక్తిగత పూర్వాపరాలలో మరియు మానసిక వికాసములలోగల భేదములు బైబిలు యేమి బోధించుచున్నది అనుదానిపై ఒక అవగాహనకు వచ్చుటలో సమస్యలు కలుగును. అనగా, దీని అర్థము మనము సత్యమును యెరుగలేము అని కాదు (యోహాను 8:32; 17:17; 1 తిమోతి 2:3, 4 చూడు). దీని అర్థము ప్రతి మార్గము సరియైనది అని కాదు లేదా దేవుడు అస్పష్టముగానున్నాడు అని కాదు; లేదా మనము యెరుగవలసిన దానిని తెలియజేయుటలో గందరగోళమునకు గురియాయెను అని కాదు (1 కొరింథీయులకు 14:33 చూడు). భిన్నమైన ఆలోచనా దృక్పథములు సంగతులను విభిన్నముగా జనులు చూచెదరు మరియు కొన్ని సార్లు సత్యమును గ్రహించుట కష్టగమును.

## అంగీకారము వైపునకు జరుగుట

మనము దేవుని వాక్యమును పఠించవలెను మరియు అట్లు చేయుటకు మనము మన యెదుట "యేక మనస్సుతోను, ఏక తాత్పర్యముతోను" (1 కొరింథీయులకు 1:10బి) లక్ష్యమును ఉంచుకొనవలెను. ప్రజలు తరుచుగా విభేదించుచుండగా, ఉన్నతమైన ఈ లక్ష్యములను గుర్తెరుగు ఆశ ఏమైనవున్నదా? కొరింథీ సంఘమునందలి భేదములపై పౌలు యొక్క మాటలు ఈ ప్రశ్నకు జవాబును వెల్లడి చేయును.

1 కొరింథీయులకు 1:10నందు సమస్యను గుర్తించి సమస్యకు తన జవాబును ఆరంభించెను. దాని తరువాత సిలువను గూర్చిన మరియు బాప్తిస్మమును గూర్చిన ప్రాథమికమైన బోధలను ఆధారము చేసుకొని కొరింథీయులను పౌలు హెచ్చరించెను. అక్కడ పరిస్థితిని గూర్చి ఆయన చేసిన సమీక్ష కొరింథీ సంఘములో తీవ్రమైన భేదములు కలవని తెలియజేయుచున్నవి:

> సహోదరులారా, మీరందరు ఏక భావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక యేక మనస్సుతోను, ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెనియు, మన

> ప్రభువైన యేసు క్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను. నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మును గూర్చి క్లోయె యింటివారివలన నాకు తెలియవచ్చెను. మీలో ఒకడు – నేను పౌలు వాడను, ఒకడు – నేను అపొల్లోవాడను, మరియొకడు – నేను కేఫావాడను, ఇంకొకడు నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము. క్రీస్తు విభజింపబడియున్నాడా? పౌలు మీకొరకు సిలువవేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము పొందితిరా? (10–13 వచనాలు).

మనుష్య జ్ఞానము పట్ల తమ ప్రేమను విడనాడవలెనని (1 కొరింథీయులకు 1:18–31) మరియు క్రీస్తు సిలువలో కనుగొనబడు దేవుని జ్ఞానము వైపునకు తిరుగవలెనని పౌలు తెలియ చెప్పెను (2:1–5). దేవుని ఆత్మచే ఆయనకు మరియు యితర వర్తమానికులకు బయలుపరచబడుటను బట్టి మీరు ఈ జ్ఞానమును యెరిగితిరని పౌలు చెప్పెను (2:6–13). "క్రీస్తు మనస్సు" కలిగియుండవలెనని ఆయన కొరింథులోని సహోదరులను వేడుకొనెను (2:16). ఈ క్రింద పేర్కొన్న చిత్రలేఖనము (diagram) పౌలు మనస్సులో కలిగియున్న లక్ష్యమును వివరించును:




A విశ్వాసి మరియు B విశ్వాసి త్రి భుజ పీఠముయొక్క ఎదురెదురుగానున్న కోణములలో ఉన్నారు. యిది వారు కొంత ప్రశ్నపై అనంగీకారములను కలిగియుండిరని వివరించుచున్నది. వారు తమ యొక్క భేదములను పరిష్కరించుకొనుటకు మరియు అంగీకారమునకు వచ్చుటకు వారికి అనేక మార్గములు కలవు. (1) తమ యొక్క రెండు స్థానములకు మధ్యన కలుసుకొనుటచే వారు రాజీ పడగలరు. (2) A, Bని తను సరియైన వాడనని ఒప్పించి, A దగ్గరకు B ని జరుపగలరు. (3) దీనిక వ్యతిరేకముగాను జరుగవచ్చును AB దగ్గరకు జరుగుట ఏమైనప్పటికి నిజమైన ఐక్యతను సాధించుటకు, *దేవుని వాక్యము* ఏమైతే బోధించుచున్నదో దానిపట్ల ఒక అంగీకారమునకు వారు రాగలరు. మరొక మాటలలో చెప్పుకొనిన, సత్యమును ఆధారము చేసుకొనుటకై వారు తప్పక ఐక్యమవుదురు. నిజమైన ఐక్యత వారు ఈ క్రింద పేర్కొన్నది చేయకపోయినంతవరకు సాధ్యపడదు.

యోహాను 17నందలి యేసు ప్రార్థన ఐక్యతపై కేంద్రీకరించెను. ఆయన ఈ అభ్యర్థనను చేసెను:

> మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు, *తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున, వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు,* వారి వాక్యమువల నాయందు విశ్వాసముంచు వారందరును ఏకమై

యుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాము (20, 21 వచనాలు; నొక్కి చెప్పింది నాది).

సత్యమునందు ఏకమగుట ఎట్లు సాధ్యపడును? 1 కొరింథీ పత్రిక 1 మరియు 2 అధ్యాయాలు దీనిని సాధించుటకు ఒకే ఒక మార్గము కలదని మనకు తెలియజేయుచున్నది; ప్రతి ఒక్క విశ్వాసి యేసునకు సాధ్యమైనంత సన్నిహితముగానుండవలెను, లేదా పౌలు మాటలలో, చూచినట్టయితే, "క్రీస్తు మనస్సు" (2:16)కు సన్నిహితముగా నుండవలెను. క్రీస్తుకు సన్నిహితముగా నుండు క్రైస్తవ సహోదరి, మరియు సహోదరులు, ఒకరిపట్ల ఒకరు వారు సన్నిహితముగా నుందురు. యిద్దరు వ్యక్తులు క్రీస్తు మనస్సును కలిగియుండినప్పుడు, వారు దేవుని వాక్యమునకు అంగీకారము కలిగియుందురు మరియు దేవుని వాక్య ప్రకారము జీవింతురు.

సంఘము యొక్క ఆరాధనలో భాగముగా వాద్య సంగీతమును విశ్వసించువారు ఆరాధనలో గాత్ర సంగీతమును చేర్చవలెనని దేవుడు ఉద్దేశించెనని విశ్వసించు వారినుండి వేరై పోయిరి. ఈ రెండు స్థానములు పరస్పరము భిన్నము కాగా, ఈ రెండు సరికావని మనము యెరుగుదుము. అప్పుడు మనము యేమి చేయవలెను. ఈ అంశముపై "క్రీస్తు మనస్సును" కనుగొనవలెను (2:16బి). కేవలము అప్పుడు మాత్రమే సత్యమైన అంగీకారమునకు రాగలము. ఈ పాఠము మరియు దానిని అనుసరించు వారిద్దరు ఏ ప్రశ్న పైనైనను క్రీస్తు మనస్సును నిర్ణయించుటకు ఒక పథకమును యిత్తురు.

## ప్రాథమికమైన ప్రారంభము

బైబిలు యొక్క అత్యంత ప్రాథమికమైన బోధ హెబ్రీయులకు 11:6నందు కలదు: "విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా." దేవుని కొరకు జీవించుట విశ్వాసముచే జీవించుట లేదా నడుచుటైయున్నది (2 కొరింథీయులకు 5:7). ఈ బోధ (teaching) బైబిలు యందంతటను కనిపించును. ఉదాహరణకు అబ్రాహాము యొక్క విశ్వాసము ఆయనను దేవుడు దీవించునట్లు చేసెను (ఆదికాండము 15:6; రోమీయులకు 4:9; యాకోబు 2:23 చూడు). ప్రవక్తలు, ఇశ్రాయేలీయులు దీవించబడుటకు వారు విశ్వాసముచే జీవించవలెనని వారికి తెలిపిరి (హబక్కూకు 2:4బి; రోమీయులకు 1:17 చూడు). కృప చేతనే రక్షణ అని పౌలు బోధించెను – అనగా విశ్వాసము ద్వారా కృప (ఎఫెసీయులకు 2:8, 9). హెబ్రీ గ్రంథకర్త విశ్వాసము లేకుండ దేవునికి యిష్టుడైయుండుట *అసాధ్యము* అని ఆయన వ్రాసినప్పుడు విషయమును అతిశయముగా చెప్పలేదు – అయితే విశ్వాసముచే జీవించుట అనగా అర్థము యేమైయున్నది? మనము విశ్వాసముచే జీవించుచున్నామా లేదా అని మనము ఎట్లు చెప్పగలము? ఏ విషయము పైనను "క్రీస్తు మనస్సును" కనుగొనుటకు, ప్రశ్నకు బైబిలు ఎట్లు సమాధానము చెప్పునో మనము చూచుదుము.

బైబిలు పరిభాషలో, విశ్వాసము అనగా కేవలము నమ్ముట కాదు, లేదా కాలము కష్టముగానున్నప్పుడు కేవలము దేవునిని విశ్వసించుట కాదు. విశ్వాసము మూడు ప్రత్యేకమైన

అంశములను కలిగియున్నది, అయినప్పటికి, అవి విడదీయరాని సంగతులై యున్నవి - *జ్ఞానము, నమ్మకము* మరియు *క్రియ.*

హెబ్రీయులకు 11:6 ఈ మూడు సంగతులను వివరించి చెప్పుచున్నది. దేవునిని సంతోషపెట్టుటకు, దేవుడు ఎవరు మరియు ఆయన యేమి కోరుచున్నాడో అనువాటి *జ్ఞానమును* క్రైస్తవులు కలిగియుండవలెను. ఎక్కడ ఈ జ్ఞానము ఉన్నది, ఆయన యేమి కోరుచున్నాడో దానిని చేయుటకు గల ఆశయమునకు సంబంధమున్నది (ద్వితీయోపదేశకాండము 10:12, 13 చూడు). మన జ్ఞానముపై క్రియ చేయు ప్రక్రియలో, మనము దేవునిని వెదకుచుండగా మనకు బహుమతి నిచ్చుటకు మనము ఆయన యందు విశ్వాసముంచవలెను. జ్ఞానము, నమ్మకము, క్రియ: ఈ మూడునూ విశ్వాసమునకు ఆవశ్యకమైయున్నవి, ఆ విశ్వాసము దేవునిని సంతోషపెట్టును.

యాకోబు 2 అధ్యాయంలో, విశ్వాసము యొక్క లక్షణమునకు సంబంధించిన సమాంతరమైన బోధను కలిగియున్నది. 14వ వచనం ఈలాగు చెప్పుచున్నది, “నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడలు ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా?” యాకోబు కొనసాగిస్తూ, ఆయన స్పష్టముగా చెప్పెను, విశ్వాసము యొక్క ఉనికిని తెలియజేయు క్రియలతో పాటుగా, జ్ఞానము మరియు విశ్వాసము కూడియున్నవి. యాకోబు మనస్సులో కలిగియున్న జ్ఞానము దేవుడు ఉన్నాడు మరియు నమ్మవలెనను వాస్తవముపై కేంద్రీకరించెను: “దేవుడొక్కడే అని నీవు నమ్ముచున్నావు. ఆలాగు నమ్ముట మంచిదే; దయ్యములును నమ్మి వణకుచున్నవి” (19వ వచనం); “కాబట్టి - అబ్రాహాము దేవుని నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడెను అను లేఖనము నెరవేర్చబడెను” (23 వచనం). నిజమైన విశ్వాసములో భాగము నమ్మకమై యున్నదని యాకోబు చూపించెను. ఎందుచేతననగా, ఆయన దేవుని నమ్మెను, దేవుడు చెప్పిన దానిని అబ్రాహాము చేసెను: “మన పితరుడైన అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠము మీద అర్పించినప్పుడు అతడు క్రియలవలన నీతిమంతుడని తీర్పుపొందలేదా?” (21 వచనం). జ్ఞానము, నమ్మకము మరియు క్రియ: యకోబుచే వివరించబడినట్టుగా అబ్రాహాము విశ్వాసమునందు ఈ మూడింటిని మనము చూతుము.

అదే విధముగా, పౌలు యొక్క విశ్వాసమునందు జ్ఞానము, నమ్మకము మరియు క్రియను మనము చూతుము. హింసయందు ఆయన యొక్క ఓర్పు పై స్పందిస్తూ పౌలు తిమోతికి ఈలాగు వ్రాసెను, “ఆ హేతువుచేత ఈ శ్రమలను అనుభవించుచున్నాను గాని, నేను నమ్మినవానిని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆ దినమువరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను” (2 తిమోతి 1:12). పౌలు తాను పొందిన అవమానమును అంగీకరించెను. ఎందుచేతననగా ఆయన యేసునందు విశ్వాసముంచెను. ఆయన విజయమును పొందుదునని మరియు ఆయన పొందిన హింసలకు ప్రతిగా బహుమతిని పొందునని నమ్మకము కలిగియున్నాడు (2 తిమోతి 4:6-8 చూడు). ఎట్లు ఆయన అటువంటి నమ్మకమునకు వచ్చెను? రక్షకుని యొక్క స్వభావము ఆయన యెరిగెను. యేసు స్వభావమును మరియు యేసు వాగ్దానములను గూర్చిన *జ్ఞానము* ప్రతి సందర్భమునందను ప్రభువును నమ్ముటకు పౌలును నడిపించెను. ఆ నమ్మకము విశ్వాసమునందు శ్రమలను మరియు అవమానములను సహించుటకు ఆయనను

*నడిపించెను.*

నిజమైన విశ్వాసమును కలిగియుండుటకు జ్ఞానము, నమ్మకము మరియు క్రియ అవసరమై ఉంటుండగా, మనము ఏమి నమ్ముచున్నామో మరియు మనము ఏమి చేయుచున్నామో అనునవి మిక్కిలి ప్రముఖమైయున్నవి. దేవుని స్వభావము మరియు మనలను ఏమి చేయవలెనని కోరుచున్నదో అనువాటిని గూర్చిన సరియైన జ్ఞానము లేకుండ, మనము ఆయనను విశ్వసించలేము లేదా ఆయన యొక్క ఆజ్ఞలు గైకొనలేము. అయితే ఆయన తన మాటను నెరవేర్చును అను నిశ్చయతగల విశ్వాసమునందు ఆయన చెప్పిన వాటిని మనము గైకొనకపోయినట్లయితే, ఆయనను గూర్చిన మన జ్ఞానము శూన్యమైయున్నది. అందుచేత, పౌలు తిమోతికి చెప్పిన దానిని తెలిసికొనుటలో మనము ఆశ్చర్యపోవలసినది లేదు,

> క్రీస్తు యేసునందుంచు విశ్వాస ప్రేమలు కలిగినవాడవై, నీవు నావలన వినిన హితవాక్య ప్రమాణమును గైకొనుము; నీకు అప్పగింపబడిన ఆ మంచి పదార్థమును మనలో నివసించు పరిశుద్ధత్మావలన కాపాడుము (2 తిమోతి 1:13, 14).

"యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయ పూర్వకముగా లోబడినవారై" (రోమీయులకు 6:17బి) యుండవలెనని వారికి విజ్ఞాపనము చేయుట ద్వారా పౌలు రోమీయులను విశ్వాసమునందు నిలిచియుండవలెనని ప్రోత్సాహించుచున్నాడు. ప్రభువు ఎవరైయున్నారు మరియు ఆయన ఏమి కోరుచున్నాడు అని తెలిసికొనుటలో విశ్వాసము ప్రారంభమగును, తరువాత ఆ విశ్వాసము విధేయతతో కూడిన నమ్మకము యొక్క ప్రతిస్పందనకు నడిపించును.

## ముగింపు

ప్రశ్నలకు సంబంధించిన సంగతులపై "క్రీస్తు మనస్సు"ను నేర్చుకొనుటకు మనము అంకితమయినప్పుడు మాత్రమే దేవుని కొరకు మనము ఎట్లు నివసించవలెనను దానిని గూర్చిన అనంగీకారములు పరిష్కారమగును. క్రీస్తు మనస్సును క్రొత్త నిబంధన రచనలయందు కనుగొందుము. రోమీయులకు 10:17 ఈలాగు చెప్పుచున్నది, "కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును." ప్రభువును వెంబడించుటలో మనము నిజముగా అంకితమయినట్లయితే దేవుడు ఏమైతే చెప్పెనో వాటియొక్క అర్థము ఏమైయున్నది మరియు ఆయన ఉపదేశమును అనుసరించుటకు నిశ్చయింతుము. ఆయన ఉపదేశము మనలను ఎక్కడికి నడిపించునో అక్కడికి.

క్రైస్తవులకు అభివృద్ధి అవశ్యకము. మనము విషయమును వెంటనే నేర్చుకొనము, అదే విధముగా మనము ఎల్లప్పుడు దేవుడు ఒక దానిని ఎందుకు చేయమనెను లేదా చేయవద్దని చెప్పెనో కూడ సరిగా నేర్చుకొనము. మనము ఆయన మనస్సు కునుగొనుటలో ఎంత ఎక్కువ నిశ్చయతను కిగియుందుమో, అంత ఎక్కువగా మన అవగాహన అభివృద్ధి చెందును. యితరులు ఆయన యొక్క మనస్సును కనుగొనుటకు నిశ్చయత కలిగియుండగా, అర్థము చేసుకొనుటలో వారు పరిపక్వత చెందుటను మనము చూతుము. మరియు మనము వారికి సన్నిహితులమగుదుము. ఈ ప్రక్రియను కొనసాగించుచుండగా, పౌలుచే వ్యక్తపరచబడిన భావమునకు మనము దగ్గరగా ఎదుగుదుము, "ఏక మనస్సుతోను, ఏక తాత్పర్యముతోను

మీరు సన్నద్ధులై యుండవలెను" (1 కొరింథీయులకు 1:10). దేవుడు ఏమైతే చెప్పెనో దానిని వినుటకు మనము శ్రద్ధ వహించుదము.